జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 2-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 326 పేజీలు: 4 వెల: రూ.7



# వన్‌టైం.. ఎమ్మెల్యేలు!

* ఏపీలో 41 మంది ఎమ్మెల్యేలకు టికెట్ అనుమానం!
* జాబితాలో జిల్లా నుంచి ఉన్నది ఎవరు?





(శ్రీకాకుళం ప్రత్యేక ప్రతినిధి, వార్త) అధికార కూటమి ప్రభుత్వానికి పదవిలో ఏడాది కూడా పూర్తికాకముందే ఎమ్మెల్యేల పనితీరు పెనుపోరుగా మారుతోంది. 2024లో అఖండ విజయం సాధించిన కూటమి, పాలన-సంక్షేమ పథకాలపై దృష్టిపెట్టినప్పటికీ, స్థానికంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. తాజా రాజకీయ విశ్లేషణలు అధికార పార్టీ శ్రేణుల్లో కలవరం రేపుతున్నాయి.

**41 మంది డేంజర్ జోన్‌లో!**

2024 ఎన్నికల ఫలితాలను సరిగ్గా అంచనా వేసిన రాజకీయ విశ్లేషకుడు ప్రవీణ్ పుల్లట తాజా ట్వీట్‌లు కలకలం రేపుతున్నాయి. ఆయన అంచనా ప్రకారం కూటమికి చెందిన కనీసం 41 మంది ఎమ్మెల్యేలు వచ్చేసారి టికెట్ దక్కించుకోలేకపోవచ్చు. దక్కినా గెలుపు తారసపడదనే ఉద్దేశంతో "వన్ టైం ఎమ్మెల్యేలు" అన్న పదాన్ని ఉపయోగించారు. అయితే ఈ జాబితాలో ఉన్నవారి వివరాలు వెల్లడించలేదు.

**సంక్షేమ పథకాలలో జాప్యం.. ప్రజల్లో నుండి వచ్చిన అసహనం**

ఒకవైపు ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ పథకాలు చేర్చే లక్ష్యంతో ముందుకెళు తుండగా, అవి ఫీల్డ్ లెవెల్‌లో అమలులో జాప్యం ప్రజల్లో అసంతృప్తికి దారి తీస్తోందన్న వాదన ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యేలను హెచ్చరించి, వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రజల్లో వ్యతిరేకత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


**శ్రీకాకుళం జిల్లాలో పరిస్థితి ఏంటి?**

శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల ఎన్నికైన కొత్త ఎమ్మెల్యేలు - పాతపట్నం నుంచి మామిడి గోవిందరావు, శ్రీకాకుళం నుంచి గొండు శంకర్, పలాస నుంచి గౌతు శిరీష, ఎచ్చెర్ల నుంచి నడుకుదిటి ఈశ్వరరావు - వీరి పనితీరుపై ఇప్పటికే స్థానికంగా చర్చలు ప్రారంభమయ్యాయి. వీరిలో ఇద్దరు మినహా మరో ఇద్దరు పాలన కన్నా రాజకీయ దూకుడుకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తుండటమే ఆ యువ ఎమ్మెల్యేల పట్ల తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తోందని విశ్లేషకుల అభిప్రాయం. ఇంకా బయటపడకపోయినా అవినీతి ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి. పుల్లట జాబితాలో వీరు ఉన్నారా లేదా అన్నది త్వరలోనే స్పష్టతకి వచ్చే అవకాశముంది.

**ఎమ్మెల్యేలు స్పందిస్తారా? లేక ప్రజలు తేల్చేస్తారా?**

ఇప్పటికే ప్రభుత్వం మీద మిశ్రమ స్పందన ఉన్నప్పటికీ, ఎమ్మెల్యేలు పనితీరు సరి లేకపోతే నిరసనలు స్పష్టమవుతాయి. ప్రవీణ్ పుల్లట లాంటి విశ్లేషకులు ఇచ్చే సంకేతాలు పార్టీలోనూ, ప్రజల్లోనూ తీవ్ర ప్రభావం చూపేలా ఉన్నాయి. మరి... ఎమ్మెల్యేలు తాము తిరిగి రావాలంటే ఇప్పుడు లెక్కలు మార్చుకుంటారా? లేక ప్రజలు తుది తీర్పు ఇచ్చే వరకూ ఊరుకుంటారా?


(ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకత మూట కట్టుకుంటున్న పరిస్థితులపై మళ్ళీ కలుద్దాం)



# ఎన్నికలకు దూరం.. పాలనకి అడ్డంకి!




* శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌కి మరోసారి ప్రత్యేక అధికారి పాలన
* ఎన్నికలపై నగరవాసుల్లో ఆసక్తి
* యువ నేతల్లో తహతహ



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Municipal Administration & Urban Development Department – Extension of term of District Collector, Srikakulam District as Special Officer to Srikakulam Municipal Corporation for a period of (6) months from 11.04.2025 to 10.10.2025 or till the elected body comes into force whichever is earlier - Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT(G)DEPARTMENT

G.O.RT.No. 382 — Dated: 01-05-2025

Read the following:-

1. G.O.Ms.No.101, MA&UD(G) Department, dated:09.10.2024.
2. From the C&DMA, AP in Lr.Roc.No.13021/27/2025/H-Sec, dated:22.04.2025.

@@@

ORDER:-

The following Notification will be published in an Extraordinary issue of the Andhra Pradesh Gazette, Dated:01-05-2025.

The Commissioner of Printing, Stationary and Stores Purchase, Andhra Pradesh, Vijayawada is requested to furnish (50) copies of the Gazette notification to the Government and also to the Director of Municipal Administration, A.P., Vaddeswaram.

NOTIFICATION

Whereas, the Commissioner & Director of Municipal Administration, AP., Vaddeswaram in his letter Lr.Roc.No.13021/27/2025/H-Sec, dated:22.04.2025 has requested the Government to extend the term of Special Officer of Srikakulam Municipal Corporation for a further period of six (6) months with effect from 11.04.2025 to 10.10.2025 (or) till the elected body comes into force, whichever is earlier, as per the provisions laid down under Section 70-G of the Municipal Corporations Act,1995, as the term of the Special Officer of Srikakulam Municipal Corporation has been expired by 10.04.2025.

2. Therefore, the Government, after careful examination, hereby extends the term of District Collector, Srikakulam as Special Officer of Srikakulam Municipal Corporation for a further period of six (6) months with effect from 11.04.2025 to 10.10.2025 (or) till the elected body comes into force, Whichever is earlier.

3. The Commissioner & Director of Municipal Administration, A.P. is requested to take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNER OF ANDHRA PRADESH)

S SURESH KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing, Stationary and Stores, Purchase, A.P., Vijayawada.
The Commissioner & Director of Municipal Administration, A.P., Vaddeswaram.
The Collector and District Magistrate, Srikakulam District & the Special Officer through the C&DMA,A.P, Vaddeswaram.
Copy to:-
The OSD to Hon'ble Minister (MA & UD)
The P.S. to the Prl. Secretary to Government.
Sf/Sc (E-1521264)

శ్రీకాకుళం, మే 1(వార్త): ఎన్నికల ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌ను మరోసారి ప్రత్యేక అధికారి పాలనకు వదిలేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఏప్రిల్ 10తో ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా కలెక్టర్ పదవీకాలం ముగియడంతో, మళ్లీ ఆ పదవిని వచ్చే ఆరు నెలల పాటు పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘంగా చూస్తే ఇది వరుసగా పద్మూడవసారి పాలకమండలి లేకుండా కొనసాగుతున్న కాలం. గత పన్నెండు సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడం వల్ల ప్రజాప్రతినిధులు లేకుండానే పాలన కొనసాగుతోంది. ఎన్నికలు ఎప్పటికి జరిగే అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభివృద్ధి కుంటుపడుతోందని, ప్రజా సమస్యలకు పరిష్కారం ఆలస్యమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకమండలి లేకపోవడం వల్ల పాలనా వ్యవస్థ ఒకే చేతిలో కేంద్రీకృతమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధుల పాలనకు ప్రత్యామ్నాయం ఏమిటి అనే చర్చ నగరంలో ఉధృతమవుతోంది. ఇదిలా ఉండగా, ఎన్నికలు ఎప్పటికైనా వస్తాయని నమ్మకం ఉంచుకున్న యువ నాయకులు ముందస్తు రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. కార్పొరేటర్ పదవిపై రాజకీయ నిరుద్యోగుల్లో ఆసక్తి పెరుగుతోంది. వివిధ పార్టీల నాయకులు గుప్తంగా ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్టు సమాచారం. ఇక ఈ ఆరు నెలల్లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలన్నది నగరవాసుల ఆశ. ప్రజలు ఎన్నుకునే పాలన పునరుద్దరమైతేనే అభివృద్ధికి దారులు వేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
శుక్రవారం 2 మే 2025


## జన, కుల గణనపై మోదీ నిర్ణయం సాహసోపేతం

**శ్రీకాకుళం, మే1(వార్త):** జన, కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఓబీసీ సంచార జాతుల విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.సురేష్‌బాబు సింగ్ స్వాగతించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కులగణనను చేర్చాలనే కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ఒక మైలురాయి అన్నారు. 94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోదీ ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత, నిబద్ధతకు నిదర్శన అన్నారు. జనాభా, కుల గణన పారదర్శకత, చట్టబద్ధమైన రీతిలో నిర్వహించాలని కోరారు. ఐక్యత, సంక్షేమం, సామాజిక సామరస్యమే బీజేపీ విధానం అన్నారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ కలిసి, మరింత న్యాయమైన, సమగ్ర భారతదేశం వైపు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



# కార్మికులకు న్యాయ సేవలందిస్తాం

**-జడ్జి యు.మాధురి**

**పలాస, మే 1(వార్త) :** కార్మికులకు న్యాయ సేవలు అందిస్తామని జడ్జి యు మాధురి అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని గురువారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి అయినా యూ మాధురి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న అసంఘటిత కార్మికుల పథకం, ఇండస్ట్రియల్ వర్కర్స్ కి, పారిశ్రామిక కార్మికులకు కూడా ఉచిత న్యాయ సహాయం ఉన్నదని ఆమె తెలియజేశారు. మహిళలైన వారికి ప్రసూతి బీమా సౌకర్యాలు ఉన్నాయని, వారి వివరాలను లేబర్ ఆఫీస్ తో నమోదు చేయించుకున్న వారు అన్ని రకాల బీమాలకు అర్హులని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫయాద్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ బి కేర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్, సీనియర్ న్యాయవాదులు పైల రాజరత్నం,వై హేమకుమార్, తాండ్ర మురళీమోహన్, జి ప్రభాకర్, హనుమంతు సుధారాణి, చాపర దివ్య, చిట్టిబాబు, శ్రీనివాసరావు శ్యామసుందర్, కోర్టు కానిస్టే బుల్స్, సూపర్డెంట్ కృష్ణ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 31వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ

**శ్రీకాకుళం, మే1(వార్త):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం 31వ డివిజన్‌లో గురువారం ఉదయం నుంచి కొనసాగుతోంది. 8గంటల సమయానికి 84 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయ్యింది. ప్రతి గడప వెళ్లి వాళ్ళ ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వడం వలన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ చంద్రన్న చల్లగా ఉండాలి కూటమి ప్రభుత్వం పదికాలాలు పాలన చెయ్యాలి అంటూ డివిజన్ ప్రజలు ఆశీర్వదిస్తూ ఉంటే చాలా గర్వపడుతున్నానని 31వ డివిజన్ ఇంచార్జ్, జంగమ సాధికారిత సంఘం రాష్ట్ర డైరెక్టర్ విభూతి సూరిబాబు తెలియజేసారు. కార్యక్రమంలో సుభాష్, అబూ ఖురేసి,పార్వతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శ్రీకాకుళం, మే1(వార్త):** చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్ల నిర్వహణ కోసం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ ఈఈ యోగేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్త రోడ్,తోటాడ, దూసి, అక్కివరం, వంజంగి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# 3, 4 తేదీల్లో బారువ బీచ్ ఫెస్టివల్

**-పకడ్బందీ ఏర్పాట్లకు కలెక్టర్ ఆదేశాలు**

**శ్రీకాకుళం, మే1(వార్త):** సుదూర తూర్పు తీరంలో అద్భుత ప్రకృతి అందాలతో అలరారే బారువ బీచ్... మే 3, 4 తేదీల్లో మరోసారి సందడిగా మారబోతోంది. ఈసారి బీచ్ ఫెస్టివల్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా, ప్రజల దృష్టిని ఆకర్షించేలా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. ఈ ఫెస్టివల్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి 70-80 శాతం మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. పలాస ఆర్డీవో ఓవరాల్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. హరిత రిసార్ట్స్ ను సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ పార్కింగ్, బారికేడింగ్ వంటి అంశాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను శ్రీకాకుళం ఆర్డీవోకు అప్పగించారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, ఫుడ్ స్టాళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. బోటు షికార్‌కు భద్రతతో పాటు ప్రయాణికులకు తక్కువ రుసుముతో ఉత్తమ అనుభవం కలిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జల క్రీడలను ఉత్తమంగా నిర్వహించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. గత వారం జరిగిన ఫెస్టివల్ అనుభవాలను పాఠంగా తీసుకుని, ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వివిధ శాఖల సమన్వయంతోనే ఈ వేడుక విజయవంతమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయం, మత్స్య, సివిల్ సప్లైస్, జిల్లా పంచాయతీ, క్రీడా ప్రాధికార సంస్థలు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పర్యాటకులకు ఇది గుర్తుండే అనుభవంగా మలచాలని అధికారులను ఆదేశించారు.

## 8న జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఎన్నికలు

**శ్రీకాకుళం, మే1(వార్త):** గొర్రెల పెంపకం దారుల సహ కార యూనియన్ ఎన్నికలు ఈ నెల 8వ తేదీన జరుగుతాయని జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్ శ్రీకాకుళం ఎన్నికల అధికారి డాక్టర్ పి. రామ మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ పాలకవర్గ సభ్యులను/ఆఫీస్ బేరర్లను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుండి పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు, సమావేశ మందిరం, అంబేద్కర్ జంక్షన్ దరి, వెటర్నరీ పాలిక్లినిక్ ప్రాంగణం ఎన్నికలు రూలు 22( బి ) చేతులు పైకెత్తి చూపే పద్ధతిలో నిర్వహించబడునని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారు ప్రకటించిన ఎన్నికల ఉత్తర్వులను, ఎన్నికల అధికారి ప్రకటించిన ఎన్నికల నోటీసును మరియు ఓటర్ల జాబితాను, సంయుక్త సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, శ్రీకాకుళం వారి కార్యాలయము వద్ద గల జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్, వారి కార్యాలయం నోటీసు బోర్డులో ప్రకటించడమైనదని, ఓటింగ్ అర్హత గల శ్రీకాకుళం జిల్లాలోని ప్రాథమిక గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘంల అధ్యక్షులు అందరికీ తెలియజేయడమైనది ఆ ప్రకటనలో తెలిపారు.

# బస్తర్‌లో ఆదివాసీలపై యుద్ధం ఆపాలి

**-మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**ప్రగతిశీల కార్మిక సమాఖ్య పిలుపు**

**పలాస, మే 1(వార్త):** బస్టర్ అడవుల్లో ఆదివాసీలపై ప్రభుత్వం చేసున్న యుద్ధం ఆపాలని, మావో యిస్టులు తో శాంతి చర్చలు జరిగేందుకు తగిన శాంతి వాతావరణం కల్పించాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా పిలుపు నిచ్చింది. పలాస మండలం మామిడిపల్లి లో 'మేడే ' సభ జరిగింది. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతు ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులు వందల మందిని అన్యాయంగా చంపేస్తున్నారని పేర్కొన్నారు . విశాఖ ఉక్కు కార్మికుల ఉద్యమం కోసం ప్రస్తావన చేశారు. అంబాని,ఆదాని వంటి పెట్టుబడిదారులకు వనరులను కట్టుబడడానికే ప్రభుత్వాలు ప్రజల మీద తీవ్రమైన తీవ్రమైన విధ్వంసానికి పాల్పడుతున్నాయని, దీన్ని ఆపాలంటే దేశంలో ఉన్న అన్ని వామపక్ష పార్టీలు సంఘాలు, ప్రజా సంఘాలు ప్రతిపాదించిన శాంతి చర్చలు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాని కోరారు. ఈ సభలో ప్రగతిశీల కార్మిక సమైక్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సభలో జిల్లా కమిటీ అధ్యక్షులు ధర్మారావు అధ్యక్షత వహించగా కృష్ణారావు, డీటీఫ్ ముఖ్యవక్తగా, అన్నపూర్ణ అడ్వకేట్ పికే ఎస్ కే నీలకంఠం, ఏ. బిఎం నుంచి కోదండం,, , వీరాస్వామి పిడిఎమ్,లు న్నారు. కృష్ణారావు మాట్లాడుతూ ఈ రోజు మేడే చరిత్రను వివరిస్తూ దేశంలో జరుగుతున్న ఉద్యమాలు రైతాంగ ఉద్యమం, బస్తర్ లో ఆదివాసులు పోరాటాలు ఆ ఆదివాసీల మీద ప్రభుత్వాలు చేస్తున్న యుద్ధం లో వందలాదిమందిని అన్యాయం గా చంపేస్తుదని. విశాఖ ఉక్కు కార్మికుల ఉద్యమం ప్రస్తావించారు. అంబానీ, ఆదాని వంటి పెట్టుబడిదారులకు వనరులను కట్టబెట్టడానికే ప్రభుత్వాలు ప్రజల మీద తీవ్రమైన విధ్వంసానికి పాల్పడుతున్నాయని. దీనిని ఆపాలంటే ఈ దేశంలో ఉన్న అన్ని వామపక్ష పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామిక వాదులు ఉమ్మడి కార్యాచరణ తో మావోయిస్టులు ప్రతిపాదించిన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. అందు కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో 'మేడే' స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పాల్గొని మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే ప్రజాసమస్యలు పరిష్కరించబడతాయన్నారు. అన్నపూర్ణ కార్మికరంగంలో వస్తున్న మార్పులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గూర్చి మాటాడారు. పీకేస్ కార్యదర్శి దుర్యోధన మార్తున్న చట్టాలు తద్వారా కార్మిక రంగం ఎదుర్కొబోయే ప్రమాదాలు గూర్చి వివరించారు. ఇంకా ఇతర ప్రజాసంఘాల నాయకులు మేడే స్ఫూర్తితో ఉద్యమాల్లో పాల్గొనాలని మాట్లాడారు. ఈ సభలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేసారు. , ప్రజాకళా మండలి కళాకారులు పాటలు పాడారు.



## మొక్కలు నాటిన కమిషనర్



**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ ఎన్.రమేశ్ తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర. ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల భవనానికి స్థలం కేటాయించండి

**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని 11వ వార్డు కౌన్సిలర్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలా రాణి కోరారు. తహసీల్దార్ వెంకట్రావు కు వినతిపత్రం అందజేశారు. ఇటీవలి ఎమ్మెల్యే అశోక్‌కి సమస్య వివరించారు. కార్యక్రమంలో కొణతాల మోహన్‌రావు, వడ్డిన కేశవరావు, జయపతి, దేవదాస్ బాలయ్య, అనసూయమ్మ, బాలరాజు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మోదీ పర్యటన విజయవంతం చేయండి : ఎంజీఆర్

**పాతపట్నం, మే1(వార్త):** అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతం చేయాలని పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు కోరారు. నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు 10 బస్సులతో భారీగా అమరావతికి బయలుదేరారు. ఈ బస్సులకు జెండా ఊపి, ఎమ్మెల్యే సాగనంపారు.

# శ్రమేవ జయతే

## -వాడవాడలా కార్మికుల దినత్సవం-ర్యాలీలు చేపట్టిన కార్మికులు-రెపరెపలాడిన అరుణ పతాకం



### ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులదే

**మందస, మే 1(వార్త):** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మందస శాఖ పక్షాన కార్మిక దినోత్సవాన్ని హరిపురం గాంధీ జంక్షన్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ పథకాన్ని మందస మండల పూర్వపు అధ్యక్షులు సీనియర్ కామ్రేడ్ కొండలరావు ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ కంచరాన మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్రానంతరం భారత ప్రభుత్వం కార్మికుల జీవన ప్రమాణాలు, దేశ ప్రగతిని దృష్టిలో ఉంచుకుని 40 కంటే ఎక్కువ కార్మిక చట్టాలను రూపొందించాయి. కనీస వేతన చట్టం 1948. పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ట్రేడ్ యూనియన్స్ చట్టం 1926. బాల నిరోధక చట్టం 1986. సమాన వేతన చట్టం 1976, ఫ్యాక్టరీల చట్టం, 1948, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఇలా అనేక కార్మిక చట్టాల ద్వారా యజమానుల దోపిడీ దౌర్జన్యాలను నిరోధించి కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించాయి. 1991 నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో భారత పారిశ్రామిక రంగంలో ప్రైవేలు రంగానికి పెద్దపీట వేశారు. ఈ నేపథ్యంలో కార్మిక చట్టాలలో సంస్కరణలు తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ సమ్మె హక్కును నిషేధించింది. 2020లో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడుగా ఏకీకృతం వేసి చివరకు సంఘం పెట్టుకునే హక్కునూ కాలదన్నింది. మందస, పలాస, సోంపేట, మా కొత్తూరు, ఇంకా అనేక మండలాలలో

ఇటుక బట్టీ కార్మికులు, హెూటల్ కార్మికులు, జీడి పిక్కల కార్మికులు, హమాలీలు, రైస్ ఇలా అసంఘటిత రంగ కార్మికులు కనీస హక్కులకు నోచుకోవడం లేదు. నెట్టి కిరి నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ ఆశ, అంగన్వాధీ. మిడ్ డే మీల్స్, కఎట% వంటి స్కీం వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులచే ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుంది. మెరుగైన జీవన విధానం కోసం కార్మిక వర్గం అలుపెరిగిన పోరాటాలు చేసిందని అన్నారు. కార్మికులు చేసే ప్రతి ఉద్యమ కార్యక్రమాలలో యుటిఎఫ్ మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు జగదీష్ బడిత్య, గౌరవ అధ్యక్షులు జన్ని సోమేశ్వరరావు, జగన్మోహన్రావు, టి గంగారావు, రత్నాల సోమేశ్వరరావు, సత్తుపల్లి లోకనాథం, గుంట మురళి, మండల లక్ష్మీనారాయణ, మందస మండల సోమేశ్వర కళాశల యూనియన్ కార్మిక సంఘ నాయకులు పురుషోత్తం, వైకుంఠరావు, మన్మధరావు, ఆనందరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

### పోరాటాలతోనే హక్కులు సాధ్యం



**మందస, మే 1(వార్త):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సి పి ఐ రాష్ట్ర నాయకులు చాపర సుందర్ లాల్ పిలుపునిచ్చారు. మందస కార్మికుల సమావేశపు భవనం ప్రాంగణంలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పతాకావిష్కరణ చేశారు కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లు పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ ప్రజలను వంచిస్తూ పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎనిమిది గంటలు పని దినం పరిరక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు కార్మిక వర్గం పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని కోరారు. కనీస వేతనంతో పాటు సమాన పనికి సమాన వేతనం అమలుకై పోరాడాలని కోరారు దోపిడీ పాలకవర్గాలు ప్రభుత్వ రంగ సంస్థ లను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు పాలకవర్గాలు ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ప్రణాళిక బద్ధంగా దశాబ్దాలుగా నిర్మించుకున్న ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రజల సంపదను పెట్టుబడిదారులకు సొంతం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకట్రావు, కార్మిక సంఘాల కన్వీనర్ వివి రమణమూర్తి, వివిధ కార్మిక సంఘాల నాయకులు బి సాంబమూర్తి, ఎస్ బాలరాజు, రేగి ప్రసాదరావు, ఎన్.మల్లేశ్వరరావు, శంకరరావు మాట్లాడారు. ఈ మేడే వేడుకలలో మహేంద్ర ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం, చండేశ్వర టైలర్ల సంఘం, కలువమ్మ ట్రక్కర్స్ యూనియన్, గిరిజన సమాఖ్య, లగేజీ ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం, బస్ యూనియన్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### భవననిర్మాణ కార్మికుల ర్యాలీ

**శ్రీకాకుళం, మే1(వార్త):** మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు శ్రీకాకుళంలో పెద్ద పనులు బందు చేసి పట్టణ అధ్యక్షులు భీమారావు, కార్యదర్శి కరగాన భాస్కరరావు, కోశాధికారి అనుపోజు కామేశ్వరరావు నాయకత్వంలో పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణమూర్తి, ఎం. ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సుమారు లక్ష మంది నిర్మాణ కార్మికులు నేడు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. అనేక సంవత్సరములు పోరాడి సాధించుకున్న నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం గత ప్రభుత్వం మెమో నెంబర్ 1214 జారీ చేసి 7/9/20 నుండి నిలుపుదల చేసింది. అవసరమైన సమయంలో కొంత మేరకైనా చేయూతగా ఉన్న క్లెయిమ్స్ నిలుపుదల వలన నిర్మాణ కార్మికుల ఆర్థిక సమస్య పెరిగింది. వివిధ కారణాల వలన నిర్మాణాలు తగ్గాయి. ఫలితంగా కార్మికులకు చేతినిండా పని ఉండడం లేదు, ఆదాయం తగ్గింది. ఈ పరిస్థితుల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణ కార్మికులకు చట్టం అమలు చేసి న్యాయం చేస్తామని ఎలక్షన్లలో హామీ ఇచ్చారు. కార్మికులు విశ్వసించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 30 లక్షల మంది నిర్మాణ కార్మికులు బ్రహ్మాండమైన మెజార్టీ తో గెలిపించారు. 10 నెలలు గడిచిన ఇప్పటివరకు వాగ్దానం అమలు కాలేదు. సంక్షేమ చట్టం అమలు కోసం నిర్మాణ




యజమానుల నుండి వసూలు చేస్తున్న సెస్ నేటికీ కొనసాగుతోంది. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుమారు 4300 కోట్లు రూపాయలు ఉంది. ఈ మొత్తం పెరుగుతూనే ఉంది. అందుచేత ప్రభుత్వ ఖజానాపై పైసా కూడా భారం లేకుండా చట్టం అమలు చేసి క్లైములు చెల్లించవచ్చు.యజమానుల నుండి సెస్ రూపంలో వసూలు చేసిన మొత్తం నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం తప్ప ఇతర అవసరాల కోసం వినియోగించరాదని చట్టం చెబుతోంది. సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెమో నెంబర్ 1214 రద్దు చేసి సంక్షేమ చట్టం అమలు చేయాలి, పెండింగ్ క్లైమ్ లు చెల్లించాలి, తద్వారా తమ ఎన్నికల హామీ అమలు చేయాలి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తంగి హరి నారాయణ మంతెన హరనాథ్ ఆధ్వర్యంలో యూనియన్ కోసం విశేషంగా కృషి చేసిన సీనియర్ సభ్యులు గంజి రాజప్పుడు, గంగు కన్నయ్య, కునుకు రాజారావు, చల్ల అప్పారావు, గేదెల చిట్టి, అరసవిల్లి సిమ్మయ్య, సిమ్మ గోవింద, ఎడ్లపల్లి గోవింద, గేదెల సప్తరాజు, పైడి రాజారావు, రామప్పుడు, అలపాన అమ్మన్న గార్లకు పట్టణ కమిటీ సన్మానం చేసింది. కార్యక్రమానికి సూర అప్పారావు, చిట్టి రాజు, వీరనాచారి, చల్ల అసిరినాయుడు, సూర అప్పారావు, అలపాన కావేరమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

### -ఐక్యతకు నిదర్శనమే మేడే

**శ్రీకాకుళం, మే1(వార్త):** ఐక్యతకు నిదర్శనమే మేడే అని, ఒక చారిత్రాత్మక చైతన్య దినమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్లో టీఎన్టియుసీ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అని పేర్కొన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషులమే...మా శక్తికి కూడా పరిమితులుంటాయి....ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని తెలిపారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలక త్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల



కోసం హౌరా రైల్వేస్టేషన్లో 1862లో సమ్మె చేశారవి వివరించారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కళ్లకు గట్టినట్లు కనిపిస్తుంటుందని, వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గు రవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కులకోసం పోరాడి విజయం సాధించిన రోజు మే 1న కార్మికులు పండగ రోజు అని పేర్కొన్నారు. కార్మికులు హక్కులను కాపాడే కార్యక్రమం కూటమి ప్రభుత్వం మన నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు మాదారపు వెంకటేష్, మాజీ పట్టణాధ్యక్షులు పొట్నూరు వెంకటరమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోరాడ హరగోపాల్, కార్మిక నాయకులు, కార్మిక సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### కార్మిక చట్టాలను రద్దు కార్మిక ద్రోహమే

**పలాస, మే 1(వార్త):** మే డే కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా సూదికొండ ప్రాంతంలో గురువారం ఐఎఫ్టియు జిల్లా కమిటీ నిర్వహించారు. కార్మికుల జెండా ఆవిష్కరణ బర్ల గోపి పోతనపల్లి మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసి భారత కార్మిక విప్లవోద్యమ అమరులకు లాల్ సలాం లో చెబుతూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ 139 వ మే డే ను లేబర్ కోడ్ లు రద్దు కోసం, బిజెపి ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా జరపాలని, జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని, ఆ పిలుపును శ్రీకాకుళం జిల్లా సూది కొండ ప్రాంతంలో మే డే ను విజయవంతం చేయడం జరిగింది. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాల అమలు చేస్తుందని, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా మత విద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. దేశంలోని కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పోరాట సాధించుకున్న 29 లేబర్ చట్టాలను రద్దు చేయడం కార్మిక ద్రోహమేనని ఆయన విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే యజమానులకు



అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని, ఈ లేబర్ కోడ్ లరద్దు కోసం కార్మిక వర్గం సంఘటితంగా, ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు ప్రైవేటుగానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన తక్షణ కర్తవ్యం కార్మిక వర్గం ముందు ఉందని, అందుకు 139 మే డే స్ఫూర్తితో పోరాటాల చేయడమే డే మేడే పోరాట వారసత్వాన్ని కొనసాగించడం కార్మిక వర్గం మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా కామ్రేడ్ తాండ్ర ప్రకాష్ సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి,గోరకల బాలకృష్ణ రైతు కూలీ సంఘం పోతన పల్లి కుసుమ ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ పి డి ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జి పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు ఈశ్వరమ్మ బర్ల జానకి రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆర్ మాధవరావు మామిడి భీమన్న, వంకల పాపయ్య జెడ్డే అప్పయ్య తదితరులు పాల్గొన్నారు. పలు ఆసంఘటీత కార్మికుల భవనాల వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేత,సీనియర్ రాజకీయ నాయకులు,వివిధ కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్, అసంఘ అధ్యక్షులు కె రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్ పింఛన్ల పంపిణీ



**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** మండలంలో పెద్ద దిక్కు యజమాని కోల్పోయిన వివిధ పేద కుటుంబం సభ్యులకు నూతనముగా మంజూ రు చేసిన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారు. వివిధ పంచాయితీ లలో మంజూరు అయిన వితంతు పించును లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్కత ఢిల్లీ రావు , డి కామేశ్వరరావు, కార్యదర్శి పోరెడ్డి సంతోష్ కుమార్, దొర ఈశ్వరావు, జి .భీమరాజు ,ఎన్ హరికృష్ణ.గంగరావు, కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# పింఛన్లతో పేదల కళ్లల్లో ఆనందం

**శ్రీకాకుళం, మే1(వార్త):**ప్రతి పేదవానికి పింఛన్ సకాలంలో అందిస్తున్నామని అందుకునేటప్పుడు ఆ పేదవాడు ఆనందం హద్దులు లేవని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం కళింగపట్నం పంచాయతీ కె మత్స్యలేసం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కచ్చితంగా కూటమి ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్ల పంపిణీ ఓ జాతర్ల సాగుతుందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పింఛన్ల పథకం అందరికీ సంతోషం కలిగిస్తుందని వారి బ్రతుకుతెరువు కోసం ఎంతో ఉపయోగకరంగా మారిందని పింఛన్ అందగానే వారి ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించి ఎవరికి అన్యాయం జరగకుండా



అన్ని చర్యలు తీసుకొని సకాలంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, మే 1(వార్త) :** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో రోజువారి శానిటేషన్ పర్యటన విధులలో భాగంగా ఈ రోజు నెహ్రు నగర్, కేటీ రోడ్డు, పలాస ఇందిరా గాంధీ జంక్షన్, ఎండిఓ ఆఫీస్ రోడ్డు, కాశీబుగ్గ మేదర వీధి, కే టి రోడ్డు జంక్షన్ లలో మురుగు కాలువల పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాల వలన కాలువల లో చెత్త పేరుకు పోయి రోడ్ల పైకి నీరు ప్రవహించి ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిన సందర్భాన్ని పురస్కరించుకొని, అన్ని కాలువలను పరిశుభ్రంగా నీరు పారే విధంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ నడిపేన రామారావు ఆదేశించారు. 9వ వార్డు మేదర వీధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీని పరిశీలించి, పింఛన్ల పంపిణీని అందరు కార్యదర్శులు, సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. చివరగా కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసి క్వాలిటీని, క్వాంటిటీని పరిశీలించడం జరిగింది. క్వాలిటీ విషయంలో కమిషనర్ రామారావు సంతృప్తిని వ్యక్తం చేశారు.



## పలాసలో వేసవి క్రీశిక్షణా శిబిరం

**పలాస, మే 1(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం లో ప్రభుత్వ ఆదేశాలనుసారం జిల్లా క్రీడా ప్రాధికారి వారి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో అథ్లెటిక్స్, టెన్నికాయిట్, ఖో ఖో క్రీడలకు నిష్ణాతులు అయిన వ్యాయామ ఉపాధ్యాయులతో ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ సదవకాశాన్ని క్రీడాకారులు యువకులు, విద్యార్థులు ఉపయోగించుకుని తమ లక్ష్యాన్ని సాధించాలని, ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ శిక్షణ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా ఇస్తూ తినలేక క్రీడలు అయిపోయారని పెంచడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి తవిటయ్య మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి గజేంద్ర, పలాస ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తారక్, మల్లా భద్రయ్య, శ్రీకాకుళం జిల్లా టెన్నికాయిట్ సంఘ అధ్యక్షుడు సంతోష్, 29 వార్డు కౌన్సిలర్ జోగ మల్లేష్, 31 వార్డు కౌన్సిలర్ బద్రి శంకరరావు, వ్యయామ ఉపాధ్యాయులు పి. తవిటయ్య, కొణతాల రామారావు, బొండాటి తిరుమలరావు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానానికే ద్యార్థులకు ఆటలు



**మందస, మే 1(వార్త):** వేసవికాలంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థుల్లో విజ్ఞానం పెంచడానికి ఆటలు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మందస పట్టణంలోని గ్రంథాలయం లైబ్రేరియన్ జె. విజయలక్ష్మి కోరారు. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల్లో విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు వేసవిలో గ్రంథాలయంనకు రారండోయ్ అనే ఈ కార్యక్రమాన్ని విజ్ఞానం, వినోదం, వికాసం కోసమే నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాయలంలో అన్ని ఆటలు, పాటలు, కథలు, కబుర్లుంటాయన్నారు. చిత్రలేఖనం, వింతలు, విశేషాలు, కబుర్లుంటాయని, విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయం పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 'నాటుసారా'పై ఎక్సైజ్ పోలీసు దాడులు

**మందస, మే 1(వార్త):** నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ దాడులు కొనసాగిస్తోంది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సోంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.బేబి ఆధ్వర్యంలో మారుమూల, గిరిజన, మైదాన, పల్లపు, ఉద్దాన ప్రాంతాల్లో కూడా నాటుసారాపై గాలింపు చర్యలు చేపడుతున్నారు. డ్రమ్ముల్లో ఉంచి భూమిలో పాతిపెట్టిన సారా నిల్వలు గుర్తించి, వెలికి తీస్తున్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మందస మండలం, రామరాయి గ్రామంలో 400 లీటర్ల బెల్లపు ఊటను, మందస మండలం గోపిటూరు గ్రామంలో 900లీటర్లు బెల్లపు ఊటను వీఆర్వో తులసిదాసు, సర్వేయర్ వినోద్, మహిళా పోలీస్ తులసి, మొబైల్ పెట్రోలింగ్ పార్టీ జీవీ రమణ, దత్తత అధికారి సుజాత సబ్ ఇన్స్పెక్టర్, కళ్యాణి సబ్ ఇన్స్పెక్టర్, అధికారులు సిబ్బంది సమక్షంలో ధ్వంసం చేసి, సవర రంగారావు ను ఇన్వాల్వ్ చేయడం జరిగిందని సీఐ బేబీ చెప్పారు. 8మంది నాటు సారాయి ముద్దాయిలను సోంపేట, కంచిలి మండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్స్ వద్ద బైండ్ ఓవర్ చేశామన్నారు. నాటు సారా నిర్మూలన భాగంగా టీం జే నారాయణపురం గ్రామం కంచిలి మండలం వద్ద జరిపిన దాడులలో 4 లీటర్లు నాటు సారాయిని సీజ్ చేసి రత్నాల బాలాజీని అరెస్టు చేశారు.



# మందసలో ఘనంగా మేడే వేడుకలు




**మందస, మే 1(వార్త):** మందస మండలంలోని చినబరంపురం గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొవడం జరిగింది. (ఎఐసిసిటుయు)అఖిల భారత సెంట్రల్ కౌన్సిల్ ట్రేడ్ యూనియన్ సారథ్యం జిల్లాలో అనేక చోట్ల నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, కిసాన్ మహా సభ జిల్లా నాయకులు, మందస మండల ఇన్చార్జి మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు, అద్యక్షులు పోతనపల్లి కామేశ్వరరావు, కార్యదర్శి డి.శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు, పలాస ఇన్చార్జి కుత్తుం దుష్యంత్, కుత్తుం లోకనాదం, బైనపల్లి రామారావు, మద్దిల జగదీష్, మందస మండల కమిటీ సభ్యులు సింహాద్రి, రవి, గౌడ రవిలతో పాటు భేతాళపురం, సాభకోట, కిల్లోయి, సందూరు మందసల నుండి కార్మికులు పాల్గొని మేడే కార్యక్రమం విజయవంతం చేసారు. సమావేశంలో పెండింగ్ లో ఉన్న అన్ని విషయాలు మీద దృష్టి ఉంచి ప్రజల పక్షాన నిలబడి పోరుబాటలో ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు. మేడే నాడు భైరిసారంగపురంలో మేడే జెండాను కే.బాలకృష్ణ ఆవిష్కరించారు, మందసలో సి.ఐ.టి. యు ఆఫీస్ వద్ద జండా టి.లక్ష్మీనారాయణ ఎగురవేశారు. అనంతరం సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా శాసనం వీధి వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి దేవేంద్ర, పడమట కేశవరావు ఆర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మే 20న అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ధరల పెరుగుదల, అవసరాలు దృష్టిలో పెట్టుకొని కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశ తదితర స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడి నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రయోజనాలు కోసం 4 లేబర్ కోడ్ లుగా మార్చి వేసిందని దుయ్యబట్టారు. కార్మిక సంఘాలను బలహీనం చేసి శ్రమ దోపిడీని మరింత పెంచుకోవడం కోసం, యజమానుల దోపిడీని, అక్రమ తొలగింపులను, పనిభారాన్ని ప్రశ్నించే పరిస్థితి లేకుండా చేయడం కోసం, పని గంటలు పెంచడానికి లేబర్ కోడ్ లు తెచ్చారని అన్నారు. ఉద్యోగులను, కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అదానీ,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తుందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల త్యాగాలతో జాతి నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమలు, పోర్టులు, రైల్వేలు, ఎల్.ఐ.సి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులు దేశ ఆర్థిక సర్వస్వాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ లకు రాయితీలు ఇస్తూ సామాన్యులపై భారాలు వేస్తుందని అన్నారు. పోరాటాలతోనే హక్కులు సాధ్యమని ఐక్యపోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహనరావు మండల కార్యదర్శి ఎం ధర్మారావు, అప్పన్న, భీమారావు ,తాతయ్య, కృష్ణారావు, సవరపాల్గొనరావు తదితరులు పాల్గొన్నారు.

**అంబుగాంలో..**

మందస మండలం అంబుగాం గ్రామంలో మేడే దినోత్సవం కార్యక్రమం జరిగింది నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లు తో ఊరేగింపు, బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగతి శీల కార్మిక సమాఖ్య, నవోదయ భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో జరిగింది.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546